## న్యూయార్క్ క్యూబాలా మారుతుంది

న్యూయార్క్ ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సిన పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు.మియామిలో జరిగిన 'అమెరికా బిజినెస్ ఫోరమ్'లో ట్రంప్ మాట్లాడుతూ.. "నవంబర్ 5న అమెరికా ప్రజలు మన ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు. మన సార్వభౌమాధికారాన్ని పునరుద్ధరించుకున్నాం. కానీ నిన్న రాత్రి న్యూయార్క్‌లో మనం మన సార్వభౌమాధికారాన్ని కొద్దిగా కోల్పోయాం. అయినా ఫర్వాలేదు, దాని సంగతి మేం చూసుకుంటాం" అని వ్యాఖ్యానించారు. ధనవంతులపై పన్నులు పెంచి ప్రభుత్వ పథకాలకు నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చి 34 ఏళ్ల మమ్దానీ గెలిచారని, ఆయన విధానాలు డెమొక్రాటిక్ పార్టీ జాతీయ ప్రణాళికకు ప్రతిబింబమని ట్రంప్ ఆరోపించారు."మన ప్రత్యర్థులు అమెరికాను కమ్యూనిస్ట్ క్యూబాగా, సోషలిస్ట్ వెనిజులాగా మార్చాలని చూస్తున్నారని నేను ఎన్నో ఏళ్లుగా హెచ్చరిస్తున్నాను. ఇప్పుడు డెమొక్రాట్లు ఎంత తీవ్రంగా ఉన్నారంటే, న్యూయార్క్ నగరంలోని కమ్యూనిజం నుంచి పారిపోయి వచ్చేవారికి మియామి త్వరలోనే ఆశ్రయం కల్పిస్తుంది" అని ట్రంప్ అన్నారు.మరోవైపు తన విజయ ప్రసంగంలో మేయర్ జోహ్రాన్ మమ్దానీ నేరుగా ట్రంప్‌ను సవాల్ చేశారు.

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు.మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ విగ్రహం పేరిట రేవంత్ రెడ్డి హడావుడి

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు.ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు.అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు.

## ప్రస్తుతం ఆ ఛార్జీని తాము 13 పైసలకు తగ్గించబోతున్నాం

ఈ నెల నుంచి కరెంట్ ఛార్జీలను తగ్గించబోతున్నట్లుగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ పరిధిలోని చౌడువాడ, కింతలి గ్రామాల్లో కొత్తగా నిర్మించిన సబ్ స్టేషన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎఫ్‌పీపీ ఛార్జీల రూపంలో యూనిట్‌కు 40 పైసలు అధికంగా వసూలు చేసిందని అన్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆ ఛార్జీని తాము 13 పైసలకు తగ్గించబోతున్నామని.. ఈ పరిణామంతో విద్యుత్ వినియోగదారులకు ఆర్థికంగా కాస్త ఉపశమనం కలుగనందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల్లో రూ.250 కోట్ల వ్యయంతో 69 కొత్త సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని తెలిపారు. 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై ఉచితంగా సౌర విద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు.

## ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేశారో..

గంజాయి దొరికేవన్నారు. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్ము వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు.

## మళ్లీ జగన్ ప్రజా పాలన వస్తుంది

అమలు చేసి చూపించారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా హామీలు గుప్పించి తీరా అధికారంలోకి వచ్చాక ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే వైయస్సార్‌సీపీ నాయకులను అక్రమ కేసులతో వేధిస్తున్నారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్ నేతృత్వంలోని ప్రజా పాలన వస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నా. వైద్య విప్లవం తెచ్చిన ఘనత జగన్‌దే..సింగిల్‌గా పోటీ చేసి 151 స్థానాల్లో భారీ విజయం నమోదు చేయడమే కాకుండా ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించారు. ప్రజా ప్రభుత్వం ఎలా ఉంటుందో తన పాలన ద్వారా చూపించారు. సమాజంలో వెనుకబాటుకు కారణం నిరక్ష్యరాస్యత అని గ్రహించి రాష్ట్రంలో విద్యావిప్లవం తీసుకొచ్చారు. ఖరీదైన కార్పొరేట్ వైద్యం చేయించుకునే క్రమంలో అప్పులపాలై కుటుంబాలు చితికిపోవడమో లేదా వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు మార్చాలని వైద్య విప్లవం తీసుకొచ్చారు. విద్య, వైద్య రంగాల్లో నాడు-నేడు కార్యక్రమం చేపట్టి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదవాడికి వైద్యం మరింత చేరువ చేయాలని తపించి తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుంది.ఢిల్లీలో నాటి కేజ్రీవాల్ ప్రభుత్వం 800 స్కూల్స్‌ను పదేళ్లలో మార్చి చూపిస్తే, వైఎస్ జగన్ హయాంలో (కరోనాతో రెండేళ్లు పోయినా) మూడేళ్లలో 16 వేల పాఠశాలలను కార్పొరేట్‌కి దీటుగా తీర్చిదిద్దారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ బడుల్లో సీట్ల కోసం రికమండేషన్ చేయాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేలను కోరారంటే ఎంతగొప్పగా తీర్చిదిద్దారో అర్థం చేసుకోవచ్చు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ బడులను నాశనం చేశారు. ఇంగ్లిష్ మీడియం రద్దు చేశారు. వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ధన దాహంతో ప్రైవేటుపరం చేస్తున్నాడు. వైద్య విద్య చదవాలన్న పేదవిద్యార్థుల ఆశలకు గండి కొట్టాడు.

## ఏ ఉద్యమానికైనా సిద్ధం

ప్రధాని మోడీ ఓట్ల దొంగ అని వైఎస్ షర్మిల విమర్శించారు. హర్యానా లో రాహుల్ పేల్చింది హై ఓల్టేజ్ హైడ్రోజన్ బాంబు అని వ్యాఖ్యానించారు .25లక్షల దొంగ ఓట్లు సృష్టించి సర్కార్ చోరీకి పాల్పడిందని ఆరోపించారు. హర్యానాలో బీజేపీ గెలుపు కోసం 25 లక్షల దొంగ ఓట్లను చేర్చిందని వ్యాఖ్యానించారు. దేశం ముందు బాగోతాన్ని, సత్యాన్ని రాహుల్ దేశం ముందు పెట్టారన్నారు. హర్యానాలో 8 ఓట్లకు ఒకటి దొంగ ఓటు అని చెప్పారు. హర్యానాలో కాంగ్రెస్ గెలిచేదన్నారు. కాంగ్రెస్‌కి బీజేపీకి మధ్య ఓట్ షేర్ పెద్ద తేడా లేదని తెలిపారు. కేవలం 1.18లక్షల ఓట్ల తేడాతో హర్యానాలో బీజేపీ అధికారంలో వచ్చిందన్నారు. 0.7 ఓట్ల తేడా మాత్రమే బీజేపీ మెజారిటీ అని చెప్పారు. హర్యానాలో జరిగింది సర్కార్ చోరీ అని వ్యాఖ్యానించారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ అన్ని కాంగ్రెస్ గెలుస్తుంది అని చెప్పారని, ఇది గమనించి దొంగ ఓట్లను సారధ్యంలో చేర్చారని వైఎస్ షర్మిల ఆరోపించారు.

## ఎవరి అనుమతితో నాడు మిమ్మల్ని అరెస్టు చేశారు?

కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఆధారాలు ఉన్నాక గవర్నర్ అనుమతి పంచాయితీ ఎందుకొచ్చిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.ఎమ్మెల్యేను అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది? ఈ దేశం, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే అరెస్టు కాలేదా? గత బీఆర్ఎస్ పాలనలో మిమ్మల్ని రెండు సార్లు అరెస్టు చేశారు. నాడు కేసీఆర్ ఎవరి అనుమతి తీసుకుని అరెస్టు చేశారని సీఎంను ప్రశ్నించారు. కేటీఆర్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి తీరు ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉందని విమర్శించారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్?లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. పార్ములా ఈ కేసులో కేటీఆర్?ను అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి కోరి 2 నెలలైనా స్పందన లేదని నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్టు చేయవద్దని ఏఐసీసీ పెద్దలు చేసిన సూచన మేరకే వారిని అరెస్టు చేయకుండా అబద్ధాలతో టైమ్ పాస్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్?ను ముందు రిమాండ్ చేయాలని ఆ తర్వాత కోర్టులో చూసుకుంటాయన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారు

ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.అభివృద్ధిపై చర్చకు సవాల్ విసరటం.. ఆ తర్వాత పారిపోవటం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అలవాటేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలపై ప్రేమ చూపిస్తూ.. ఇతర పార్టీల పాలిత రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని షేక్‌పేట, యూసుఫ్‌గూడలో రోడ్‌షో నిర్వహించి కార్నర్ మీటింగ్‌లలో సీఎం ప్రసంగించారు. 'చర్చలకు సవాల్ విసరడం.. పారిపోవడం కేటీఆర్‌కు అలవాటే. గతంలో గంజాయి, డ్రగ్స్ టెస్టులంటే అమర వీరుల స్థూపం వద్ద నేను ఆరు గంటలు వేచి చూశాను. ఆయన రాలేదు. అసెంబ్లీలో చర్చిద్దామంటే తండ్రి కొడుకులు పారిపోయారు. మొన్నటికి మొన్న కంటోన్మెంట్‌లో శ్రీ గణేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నేను రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేశానని చెబితే.. అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పు రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. శ్రీ గణేష్ రూ.5 వేల కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలు చూపిస్తే.. రాజీనామా చేయకుండా పారిపోయిన కేటీఆర్, మళ్లీ చర్చలకు సవాల్ విసురుతున్నారు'అని ఎద్దేవా చేశారు.

తెలంగాణపై కేంద్రం వివక్ష

బీజేపీ పాలిత గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలో అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్రం.. కాంగ్రెస్ పాలిత తెలంగాణకు అన్యాయం చేస్తోందని సీఎం విమర్శించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, యూపీలో గంగానదీ రివర్‌ఫ్రంట్, ఢిల్లీలో యమునా రిఫర్‌ఫ్రంట్ కట్టుకోవచ్చు కానీ, హైదరాబాద్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ ఎందుకు కట్టుకోకూడదు అని ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డిని గెలిపించి కేంద్ర మంత్రిని చేస్తే హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరణ, గోదావరి జలాలు, మూసీ అభివృద్ధి, ట్రిపుల్ ఆర్ రేడియల్ రోడ్లకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 'కాళేశ్వరం కేసులో కేసీఆర్‌పై సీబీఐ కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నిస్తే.. నాతో చర్చిస్తానని కిషన్‌రెడ్డి అంటున్నారు. నాతో చర్చలేంటి? ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాతో చర్చించి కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపేందుకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదో కొట్లాడాలి'అని సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను 30 వేల మెజార్టీతో గెలిపిస్తామని, కిషన్‌రెడ్డికి దమ్ముంటే డిపాజిట్ తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లో తాను మూడు సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఎంతో ఉందని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి సమస్య ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజహరుద్దీన్, కొండా సురేఖ, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, మజ్లిస్ ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఆధారిత పాలన అత్యంత కీలకం

మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు.రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు.

వేగంగా నిర్ణయాలు...

2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని సూచనలు చేశారు.ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నారని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.డేటా ఆధారిత పాలనపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని చెప్పారు. క్షేత్రస్థాయి వరకూ అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని తెలిపారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు.

# కొత్త టెక్స్‌టైల్ పాలసీ వల్లే పెట్టుబడులు వస్తున్నాయి

ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె వెల్లడించారు.రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. కేవలం ఒకచోటే కాకుండా, అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు సవిత వివరించారు.భక్త కనకదాస ఒక సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, కుల వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం రగిలించారని కొనియాడారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు ఆయన చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు. అటువంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.గతేడాది కూడా అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జౌళి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు 9 కంపెనీలు ముందుకొచ్చాయని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న పార్టనర్‌షిప్ సదస్సులో ఈ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకోనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిన్న రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆయా కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో కొందరు ప్రతినిధులు నేరుగా పాల్గొనగా, మరో ఐదుగురు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మ్యాట్రెస్ మాన్యుఫ్యాక్చరింగ్, అపెరల్ ప్రొడక్షన్, గార్మెంట్స్ తయారీ, పాలిస్టర్ వేడింగ్ వంటి యూనిట్ల ఏర్పాటుకు ఈ సంస్థలు ఆసక్తి చూపినట్లు మంత్రి సవిత ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా, ఈ కంపెనీలు తమ పరిశ్రమలను రాయలసీమ ప్రాంతంలో స్థాపించడానికి సుముఖత వ్యక్తం చేశాయని ఆమె పేర్కొన్నారు. ఏయే ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే అంశంపై విశాఖ సదస్సులో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన టెక్స్‌టైల్ పాలసీకి పారిశ్రామికవేత్తల నుంచి మంచి స్పందన వస్తోందని మంత్రి సవిత అన్నారు. ఈ పాలసీ వల్లే పలువురు పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని కంపెనీలు రాష్ట్రంలో తమ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశానికి హాజరైన నలుగురు పెట్టుబడిదారులను మంత్రి సవిత ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నిన్న జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన తెలుగు ఫిలిం క్లబ్‌లో సినీ రంగ ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ఇప్పుడు తెలంగాణలో గానీ సినీ పరిశ్రమకు మేలు జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాల వల్లేనని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు ఇంతమంది ప్రాణాలు పోతే మీకు బాధ్యత లేదా?

పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సంకల్ప పాదయాత్ర మొదలు పెట్టి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి.. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలగుండా 134 నియోజకవర్గాల్లో అన్నివర్గాలకు చెందిన లక్షలాది మందిని పలకరించారని చెప్పారు. పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో తనకు ఎదురైన అనుభవాలను, ప్రజల ఆకాంక్షలను వివరిస్తూ వాటికి తాను ఏం చేయబోతున్నానో వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు వివరించడమే కాకుండా అధికారంలోకి రావడంతోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజా పాలన అంటే ఇలా ఉండాలి అనే విధంగా ట్రెండ్ సెట్ చేశారని పార్టీ నాయకులు తెలియజేశారుసమాజంలో ఉన్న ఆర్థిక, సామాజిక అసనమానతలు తొలగించేలా నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే మార్గంగా భావించి ఆ రంగాల్లో వినూత్న మార్పులు తీసుకొస్తే.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వాటిని పూర్తిగా సర్వనాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దురహంకార, ప్రజా వ్యతిరేక అవినీతి పాలనకు వ్యతిరేకంగా 2027నుంచి వైఎస్ జగన్ మరోసారి పాదయాత్ర చేస్తారని మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పేర్ని నాని, సాకె శైలజానాథ్, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, టీజేఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, మురుగుడు హనుమంతరావు, వరుదు కళ్యాణి, రుహుల్లా, వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.దేశ రాజకీయ చరిత్రలో ఈరోజు సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు ఇది. వైయస్ జగన్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం రాష్ట్ర చరిత్రను మార్చేసింది. తన పాదయాత్ర ద్వారా అడుగడుగునా అన్ని వర్గాల వారిని కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ తన ఐదేళ్ల పాలనలో అమలు చేసి పాలనలోనూ దిక్సూచిగా నిలిచారు.పజ్రాసంకల్ప పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల కష్టాలను, ఆకాంక్షలను దగ్గర్నుంచి చూసిన పార్టీ అర్టీ అధ్యక్షులు వైయస్ జగన్, వాటికి పరిష్కారాలను వెతుకుతూ ఆసాంతం ముందుకుసాగారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా హామీలు గుప్పించి తీరా అధికారంలోకి వచ్చాక ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే వైయస్సార్‌సీపీ నాయకులను అక్రమ కేసులతో వేధిస్తున్నారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్ నేతృత్వంలోని ప్రజా పాలన వస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నా. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వైఎస్ జగన్, నిరంతరం ప్రజా శ్రేయస్సు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకుసాగారు. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు, వేధింపులు, కేసులు, ఒత్తిళ్లు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయలేదు. ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజల ఆకాంక్షలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేశారు. తన 3,648 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా 2,516 గ్రామాల ప్రజలను పలకరించి వారి ఆకాంక్షలను స్వయంగా తెలుసుకున్నారు.

# బోరబండకు వస్తున్నా.. ఎవరు ఆపుతారో చూస్తా..

పోలీస్ శాఖ బహిరంగ నిర్వహించేందుకు ముందు అనుమతి ఇచ్చింది. తొలుత అనుమతిచ్చి ఆ తర్వాత రద్దు చేసింది. బహిరంగ సమావేశం నిర్వహించేందుకు పోలీసులు అనుమతి రద్దు చేయడంపై బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి ఇచ్చి ఎందుకు రద్దు చేశారని ప్రశ్నిస్తున్నారు.ఈ క్రమంలో పోలీసుల తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరబండకు నేనొస్తున్నా.ఎవరు అడ్డుకుంటారో చూస్తా. ఇట్లాంటి అడ్డంకులు బీజేపీ ఎన్నో ఎదుర్కొని పోరాడింది. బీజేపీ కార్యకర్తలారా, ప్రజలారా.. సాయంత్రం బొరబండకు తరలిరండి' అంటూ పిలుపునిచ్చారుజూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఆధ్వర్యంలో బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇచ్చినట్లుగానే ఇచ్చి ఉపసంహరించుకున్నారు.ఈ నేపథ్యంలోనే పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బోరబండ సభకు అనుమతిని ఇవ్వకపోవడంపై తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పోలీసులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోరబండకు తాను వస్తున్నానని..ఎవరు అడ్డుకుంటారో చూస్తానని అన్నారు. ఇలాంటి నిర్బంధాలు, అడ్డంకులను బీజేపీ ఎన్నో ఎదుర్కొని పోరాడిందని కామెంట్ చేశారు. బీజేపీ కార్యకర్తలారా, ప్రజలంతా సాయంత్రం బోరబండకు తరలి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ దమ్మేందో ప్రభుత్వానికి చూపించాలని బండి సంజయ్ కాషాయ శ్రేణులకు పిలుపునిచ్చారు.బోరబండ లో రోడ్ షోకు అనుమతి కోరలేదంటూ పోలీసులు చెప్పడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వాటికి సంబంధించిన కాపీని, అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన సర్క్యులర్‌ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. తమాషా చేస్తున్నారా? అంటూ పోలీసులపై రెచ్చిపోయారు. రాష్ట్రంలో దారుస్సలాం పాలన నడుస్తోందా? అని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఎంఐఎంకు తొత్తులుగా మారారా? అని మండిపడ్డారు. బోరబండలో బీజేపీ తడాఖా ఏంటో చూపిస్తాం.. బీజేపీ శ్రేణులారా.. బోరబండకు భారీగా తరలిరండి అని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కాగా, జూబ్లీహిల్స్ బై పోల్ ఎన్నికల ప్రచారం మరో నాలుగు రోజుల్లో ముగియనుంది. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు సైతం ప్రచారం స్పీడ్ పెంచాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొలది నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ బోరబండలో ఎన్నికల ప్రచారంను నిర్వహించడానికి పోలీసుల నుంచి పర్మిషన్ తీసుకున్నారు. దీనికి తొలుత ఓకే చెప్పిన పోలీసులు ఆ తర్వాత అనూహ్యంగా అనుమతి నిరాకరించారు. దీనిపై బండి సంజయ్ మండిపడుతున్నారు .హైదరాబాద్‌లోని బోరబండలో ఈరోజు జరగాల్సిన కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు. తొలుత సభకు అంగీకారం తెలిపి, చివరి నిమిషంలో అనుమతి నిరాకరించడంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామంతో బోరబండలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ విషయంపై బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకసారి అనుమతి మంజూరు చేశాక, మళ్లీ రద్దు చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.ఏదేమైనా, అనుకున్న ప్రకారం సాయంత్రం బోరబండలో సభ నిర్వహించి తీరుతామని ధర్మారావు స్పష్టం చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 07-11-2025

## త్రిపురాంతకేశ్వర స్వామి బాల త్రిపుర సుందరి దేవి ఆలయాలను దర్శించుకున్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు




**త్రిపురాంతకం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల పుణ్యక్షేత్రానికి తూర్పు ముఖద్వారమైన ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకేశ్వరాలయం లో గురువారం శ్రీ త్రిపురాంతకేశ్వర బాలా త్రిపుర సుందరి దేవి ఆలయాలలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కుటుంబ సమేతంగా హాజరైన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి దొంత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయాల ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వ నారాయణ శర్మ ధూపాటి ప్రసాదు శర్మలు వారికి పూర్ణకుంభంతో తాళమేళాల భజంత్రీలతో స్వాగతం పలికారు ఉభయ ఆలయాలలో కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు ఆయన వెంట యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తోపాటు పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు మండల టిడిపి నాయకులు బోగోలు సుబ్బారెడ్డి కాకర్ల కోటయ్య కొలకలూరి కుమార్ ఎర్రగొండపాలెం మండల పార్టీ నాయకులు కందుల నారాయణరెడ్డి త్రిపురాంతకం మండల టిడిపి నాయకులు దేవినేని చలమయ్య నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ

**స్టిక్కర్ ఆవిష్కరణ**



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అను స్టిక్కర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాతవరం మండలంలో ప్రతి ఇంట ప్రతి ఇంటా స్వదేశీ అండ్ స్టిక్కర్ని అంటించాలని నాతవరం మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి పిలుపునిచ్చారు డియర్ వరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు విదేశీ వద్దు స్వదేశీ ముద్దు అని నినాదంతో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వాడాలని తద్వారా మన దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా బలపడతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గవిరెడ్డి త్రినాథ్ ఎర్ర సూర్యనారాయణ లాలం వెంకటరమణారావు వేముల సూర్యనారాయణ అన్నం రెడ్డి శ్రీరామమూర్తి ద్వారపురెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు


## నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నాతవరం పోలీసులు సహకారంతో నిరుద్యోగులను జాబ్ మేళాకు పంపించడం జరిగింది ఈరుడి సుమంత్ కొరప్రోలు ఏసు పేటీఎం కంపెనీలో ఉద్యోగాలను పొందారు వీరికి నెలకు 17 వేల రూపాయలు జీతం తో పాటు ఉద్యోగ నియామక పత్రాలను చోడవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది . వీరు గతంలో ఖాళీగా ఉంటూ మద్యపానం ధూమపానం చేస్తూ చెడు వ్యసనాలకు బారినపడి న కొంతమంది యువతను నాతవరం ఎంపీడీవో నాతవరం బీహెచ్సీ డాక్టర్ కౌన్సెలింగ్ చేసి సత్ప్రవర్తన కలిగే విధంగా పోలీసులు తీర్చిదిద్దారు ఇందులో ఇద్దరు అభ్యర్థులకి మంచి ప్యాకేజీ తో నాతవరం నర్సీపట్నం ప్రాంతాలలో పేటీఎం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో చిన్న ఉద్యోగం లభించింది వారు ఇకనుండి ఉద్యోగరీత్యా బైకు ఎక్కువగా వాడతారు అందువలన జాగ్రత్త కొరకు హెల్మెట్ ను నాతవరం ఎస్సై వై తార్కేశ్వరరావు వారికి బహుమానంగా ఇచ్చి ఉన్నారు యువత చెడు వ్యసనాలలో ఉన్న వారిని కౌన్సిలింగ్ ఇచ్చి మంచి ప్రవర్తన కలిగే విధంగా తీర్చిదిద్దిన పోలీసు సిబ్బందికి నాతవరం మండలం ప్రజలు రుణపడి ఉంటారని పలువురు అన్నారు

## అయ్యప్ప స్వాముల మెట్ల పడి పూజలు

పరిశా వెంకట్ దంపతులు




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల నందిరాజు తోట గ్రామం శివాలయంలో మరీదు వెంకటేశ్వరరావు దాసరి వెంకటేశ్వరరావు గురు స్వాముల ఆధ్వర్యంలో భక్తి పరవశంతో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం బాపట్ల ఐ న్యూస్ పరిశా వెంకట్ పాల్గొని ఘనంగా నిర్వహించారు అయ్యప్ప భవాని శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి సేవలో తరిశారు ఈ సందర్భంగా బాపట్ల ఐ న్యూస్ రిపోర్టర్ పరిశా వెంకట్ స్వయంగా స్వాములందరికీ సద్ది కార్యక్రమం ఏర్పాటు చేసి సేవాభావాన్ని ప్రదర్శించారుపాల్గొన్న స్వాములు ఆయన భక్తిని ప్రశంసించి అయ్యప్ప స్వామి దయ దివ్య కృప ఎల్లప్పుడూ వెంకట్ పై ఉండాలని ఆశీర్వదించారు పడి పూజా సద్ది సేవలతో ఆలయ ప్రాంగణం స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మార్మోగి భక్తి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో నందిరాజుతోట గ్రామ పెద్దలు అయ్యప్ప భజన భక్తి బృందం పాల్గొన్నారు

## చెకుముకి టాలెంట్ టెస్టులో సత్తా చాటిన అఖిల్ స్కూల్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన అధినేత ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు,(ది ఇన్వెస్టిగేషన్) నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జన విజ్ఞాన వేదిక,మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో సీనియర్స్ విభాగంలో అఖిల్ స్కూల్ విద్యార్థులు రెండో స్థానం దక్కించుకున్నారని కరస్పాండెంట్ ఇనకోటి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జ్ రెడ్నం నాగశ్రీ,ఉపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్రవారిపాలెం తుమ్మలపల్లిరెండు గ్రామాలకు దారేది...?



**కర్లపాలెం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలంలోని నర్రవారిపాలెం తుమ్మలపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్లు పెరిగి రెండు గ్రామాల ప్రజలు నడవటానికి అసలు వీలు లేకుండా ఉంది దీనిపై పంచాయితీ వారికి ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదు కలెక్టర్ అయినా సమస్య ను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## తాండవ జలాశయం వద్ద కార్తీకమాస మహోత్సవం



ముఖ్య అతిథిగా హాజరైన జనసేన

నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర

**నాతవరం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండల అధికారుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తాండవ నల్లకొండమ్మ ఆలయం వద్ద కార్తీకమాస మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటువంటి కార్తీకమాస మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో ఎన్నో ఒత్తిళ్ల గురవుతూ ఉంటారని, వారి కోసం ఇటువంటి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అధికారులు పేదల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోంద్రు మరిడయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటంశెట్టి సీతారామ్మూర్తి, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు రెండు కోట్ల 28 లక్షలు వెంటనే చెల్లించాలి

ఎమ్మెల్యే వెంటనే.. స్పందించాలి ..

సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఈనెల 7వ తేదీ హెచ్ఎం లతో జాయింట్ మీటింగ్ కు డీఈఓ అంగీకారించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులందరికీ ఇన్సూరెన్స్, పిఎఫ్ ,ఈఎస్ఐ ,యూనిఫారం, గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే , హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు.. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం వంట కార్మికులుగా కొనసాగుతున్నారు. కాబట్టి అధికారులైనా, ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ,సరస్వతి, ప్రమీల, పరశు రాములు ,దుర్గయ్య, సత్తయ్య, వాణి ,స్వప్న, రెడ్డి రజిత ,షబ్బీర్ ,జావీద్, కార్మికులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలి...





టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన..

ఫీజు బకాయిలు వచ్చేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం..

రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లిటిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని,వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు,వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థి సంఘం స్వాగతిస్తామని అన్నారు ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్,తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి,సతీష్,రాజు,నవీన్, సందీప్,రమేష్,నందకిషోర్ లు పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్




**ఆలేరు నవంబర్ 6. (అఖండడభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన ముసునూరు భారతమ్మ, కళ్లెం బాలమ్మలు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎస్ విజయ్ కుమార్, నాయకు బిజని భాస్కర్, మెరుగు శ్రీధర్,సుదగాని సాగర్, ఆలేటి పాండు, గడమి సాయినాథ్, చింతకింది మురళి, గాడిపల్లి రమేష్, రచ్చ హనుమంతు, సాగర్, రాజశేఖర్,శ్రీరాముల శ్రీనివాస్, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## 5 వేల కోట్లు ఇచ్చేవరకు కాలేజీలను తెరవము

ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధుల వెల్లడి....



**హైదరాబాద్ నవంబర్ 6., (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలకు బకాయి ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ లను ప్రభుత్వం విడుదల చేయాలని ప్రధాన డిమాండ్ తో విద్యాసంస్థలను బంద్ చేసిన విద్యాసంస్థల ప్రతినిధులు గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు వేల కోట్ల రూపాయలను విడుదల చేసే వరకు ప్రైవేట్ విద్యాసంస్థలను తెరిచేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మా తదితర ఒప్పేసికల్ కాలేజీలు నవంబర్ 3 నుండి నిరవధిక బంద్ పాటిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం బకాయి పడ్డ పదివేల కోట్ల రూపాయలకు గాను ప్రస్తుతం ఐదువేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వలన అధ్యాపకులకు సైతం వేతనాలు ఇచ్చే పరిస్థితులలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు లేరని అన్నారు. ప్రభుత్వం వెంటనే 5000 కోట్ల రూపాయలను విడుదల చేస్తే, విద్యాసంస్థలను పున ప్రారంభిస్తామని తెలిపారు....

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు అందజేత....




**తుర్కపల్లి నవంబర్ 6.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన దేవుని శ్రీను, గ్రామపంచాయతీ అన్నిటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న పోతరాజు కిష్టయ్యలు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం నాడు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు, అనంతరం మీడియాని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐరయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిట్ట కిషన్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరప్పల బాలయ్య, జేరిపోతుల చంద్రయ్య, మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గుంటి మల్లేష్ యాదవ్, బూత్ కమిటీ అధ్యక్షుడు గాజే మల్లేష్, జన కాంగ్రెస్ నాయకులు ధ్యానబోయిన సురేష్, ప్రవీణ్, నల్ల రాజు, మృతుని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో తెలిసిన పలు కుటుంబాలను పలకరించిన మురళిరాజు

నిరుపేదలకు అండగా నిలుస్తున్న మురళిరాజు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 6):** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వల్లూరి రావయ్యామ్మ ఇటీవల కాలంలో కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే మురళిరాజు హాస్పిటల్ కి వెళ్లి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ ను సంప్రదించి రావయ్యామ్మ కి అన్ని రకాల ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు రావయ్యామ్మ కుటుంబ సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోక్సో కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ..!

30,000 జరిమానా విధింపు..

బిచ్కుంద పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష

సాక్ష్యాలతో నిరూపిత న్యాయం..

చిన్నారులపై దారుణాలకు తావులేదు చట్టం

ముందు ఎవరూ తప్పించుకోలేరు..

నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన

అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ

యం.రాజేష్ చంద్ర, ఐపిఎస్ ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** 2022 సెప్టెంబర్ 18న స్కూల్‌కు సెలవు ఉండగా బాధితురాలు ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో, బిచ్కుంద మండలంలోని ఫత్లాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు యగు జల్దేవార్ శ్రీనివాస్ పిలిచి బాలికను అతని ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించగా, బాలిక బయపడి గట్టిగా కేకలు వేసింది. సమీపంలో ఉన్న నానమ్మ వచ్చి దర్వాజాలు గట్టిగా కొట్టగా, నిందితుడు బాధితురాలిని బెదిరిస్తూ జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని పారిపోయాడు. తరువాత సాయంత్రం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చినప్పుడు బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, 2022 సెప్టెంబర్ 19న బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కుటుంబ సభ్యులను, గ్రామస్తులు విచారించి జల్దేవార్ శ్రీనివాస్ ని నేరస్తునిగా గుర్తించి పి ఓ సి ఎస్ ఓ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ విషయములో సాక్షులను విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నేరస్తుడిపై కోర్టులో పి ఓ సి ఎస్ ఓ కేసులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించారు. జిల్లా న్యాయమూర్తి సిహెచ్. వి ఆర్ ఆర్ వర ప్రసాద్ నిందితుడిపై ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూపాయలు%అ%30,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసును సరైన పద్దతిలో విచారించిన అప్పటి బిచ్కుంద ఎస్ హెచ్ ఓ కె. శ్రీధర్ రెడ్డి, పోలీస్ తరపున వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శేషు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్ హెచ్ ఓ ఏ. మోహన్ రెడ్డి , కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్ ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ కె, శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన ధ్రువతార భారతి మాదిగ 8వ వర్ధంతి



దళితుల ఆత్మ గౌరవం కై నవంబర్ 17న చలో ఢిల్లీ....

**భద్రాచలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఉదయ్ హాస్పిటల్ నందు మాదిగ డాక్టర్ల,మాదిగ మేధావుల, మాదిగ ఉద్యోగస్తుల, మాదిగ మహిళల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంఆర్పిఎస్ నాయకులు అలవాల రాజా పెరియార్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ ఉదయ్, డాక్టర్ కౌసన్య, డాక్టర్ కిరణ్, ఈటె రాజేశ్వరరావు, నారపొంగు శ్రీనివాస్, దేపంగి రమణయ్య మాదిగ, దేపంగి గోపాల కృష్ణ,మేకల లత, చిట్యాల రజిత, నదిపింటి మధు లు మాట్లాడుతూ... మాదిగలు సమాజహితం కోరే వారని, సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని,మాదిగలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో అంటరానితనాన్ని, అవమానాన్ని వివక్షతను చిన్నతనం నుండే అనుభవించామని, ఉన్నత స్థానంలో ఉన్నామంటే మహనీలు ఇచ్చిన స్ఫూర్తే కారణమని అన్నారు. డాక్టర్లుగా, ఉద్యోగస్తులుగా ఎన్ని సేవలు చేసిన కులం కారణంగా వివక్షతల గురవుతున్నామని గుర్తు చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పిలుపులో భాగంగా 2017 న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొని హక్కుల సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అప్పటి ప్రభుత్వ అధికార మదానికి, పోలీసుల లాఠీ దెబ్బలకు బలైన మహజన అణి ముత్యం భారతి మాదిగ కు ఘన నివాళు లర్పించారు.అదేవిధంగా దళితుల ఆత్మకూరు కోసం నవంబర్ 17న ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి యువకులు విద్యార్థులు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు కోటమర్తి శ్రీనివాస్, దేపంగి రామకృష్ణ, మిరియాల రాము, చెక్క నర్సింహారావు, దేపంగి నర్సింహ రావు, ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, చెన్నం కృష్ణ మాదిగ, రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ, పొడుతూరి శంకర్ మాదిగ, మానవహక్కుల నేత, వికలాంగుల నాయకులు కిష్టా శ్రీనివాస్, అన్నం సత్తిబాబు, ఎంఎంఎస్ నాయకులు కొప్పుల నాగమణి, నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్రతి చెంచు గిరిజన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**శ్రీశైలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం.లో శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ కు కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. గుండ్ల చెంచుగూడెం విటీడీఏ ప్రెసిడెంట్ పులిచర్ల అంజి ఐటీడీఏ పిఓ ను కలిసి వినతిపత్రం ఇచ్చి వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం పరిధిలో ఉన్న గుండ్ల చెంచుగూడెం లో దాదాపు 29 కుటుంబాలు ఆ గూడెంలో జీవిస్తున్నారని అయితే ప్రతిసారి వర్షాలు పడ్డప్పుడల్లా పైనుంచి వచ్చే కొండ వర్షపు నీరు ఆ గూడెం లో ఇళ్లల్లోకి వస్తున్నాయని. ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నారని వారికి పక్కనే స్థలం కేటాయించి ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని పిఓను కోరగా స్పందించిన ఆయన నేనొచ్చి విజిట్ చేసి పై అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా నక్కంటి చెంచు గిరిజన గూడెం మినీ అంగన్వాడి స్కూల్ ఏర్పాటు చేసి పిల్లలకు చదువు చెప్పేలా ఏర్పాటు చేస్తాననిఇష్టకామేశ్వరిగేటు నుండి ఫారెస్ట్ వారు పాలుట్ల వరకు మట్టి రోడ్డు ఏర్పాటు చేశారని కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్డంతా



కొట్టకపోయిందని బ్రిడ్జిలు తెగి రెండు గూడాల చెంచులు వైద్యానికి వారి కుటుంబ అవసరాలు వస్తే ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని వారు వస్తున్నారని ఆయనకు చెప్పగా స్పందించిన ఆయన ఫారెస్ట్ డి ఎఫ్ తో మాట్లాడతానని ఆయన తెలిపారు . యదార్థంలో చెంచు గిరిజన గూడెం పది కుటుంబాలకు వ్యాపారాలు చేసుకునే వారికి దుబ్బుడు బండ్లు ఇప్పిస్తాం కానీ సగం డబ్బులు మీరు కట్టుకోవాలని వ్యాపారాలు చేసుకుంటారని. చెంచులకు చెప్పారు.



ఈ సమస్యలను జిల్లా కలెక్టర్గిరిజన సంక్షేమ శాఖకమిషనర్ ఫారెస్ట్ ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లిపరిష్కరింపబడెలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు ఐటీడీఏ పిఓ ను కలిసిన వారిలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం మండల కార్యదర్శి కుడుముల వెంకటేశం విటీడీఏ సెక్రెటరీ వెంకటమ్మ. పులిచెర్ల పెద్ద బయన్న పులిచెర్ల గంజి బయన్న. చెంచు గిరిజనమహిళలు యువకులు పాల్గొన్నారు

# రైతులను మోసం చేసిన పత్తి కొనుగోలుదారులు



వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.

రైతుల చెమట ఫలానికి న్యాయం చేస్తాం

౹ ఎస్సై నరేష్ భరోసా

**వెల్దుర్తి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వెల్దుర్తి, నరసాపురం ప్రాంతాలకు చెందిన పత్తి రైతులు తమ పంటను కొనుగోలు చేసిన వ్యాపారులు తూకం యంత్రాలలో రిమోట్ కంట్రోల్ సిస్టమ్ ఉపయోగించి తక్కువ తూకం చూపించి మోసం చేశారంటూ వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతులు తమ పత్తి విక్రయం సమయంలో ఎలక్ట్రానిక్ కాటన్ యంత్రాలను దుర్వినియోగం చేసి తూకం తక్కువగా చూపించడంతో భారీ ఆర్థిక నష్టం కలిగిందని వివరించారు. రైతులు ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకువచ్చి, మోసపూరితంగా వ్యవహరించిన కొనుగోలుదారుల వద్ద నుండి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

**పోలీస్ స్పందన :** ఈ ఘటనపై స్పందించిన వెల్దుర్తి ఎస్సై ఎం. నరేష్ మాట్లాడుతూ "రైతుల ఫిర్యాదు స్వీకరించాం. మొదటి దశలో యంత్రాల సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తాము. మోసం నిరూపితమైతే సంబంధిత కొనుగోలుదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రైతుల చెమటతో పండిన పంటకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాం," అని తెలిపారు.

**రైతుల మనోభావాలు:** "మా కష్టం వృథా కాకుండా చూడండి. వ్యాపారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయండి," అని విజ్ఞప్తి చేశారు. రైతుల న్యాయపోరాటానికి మద్దతుగా స్థానిక రైతు సంఘాలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. ఈ ఘటన రైతులలో ఆందోళన కలిగించిన నేపథ్యంలో, వెల్దుర్తి పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు ౹ ఎస్సై నరేష్

చిన్న ఆటో డ్రైవర్లకు వెల్దుర్తి పోలీసుల కౌన్సిలింగ్






**వెల్దుర్తి, నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో చిన్న ఆటోలు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వెల్దుర్తి ఎస్సై ఎం. నరేష్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో యూనియన్ సభ్యులతో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ౹ ట్రాఫిక్ అంతరాయం లేకుండా పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఆదివారం మినహా మిగతా రోజులలో చిన్న ఆటోలు ప్రధాన రహదారులపై తిరగకుండా, సంత మార్కెట్ పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ నుంచే ప్రయాణాలు ప్రారంభించాలని సూచించారు. అలాగే ఆటోల్లో ఓవర్ లోడింగ్ చేయకుండా, నిర్ణీత పరిమితిలోనే ప్రయాణికులను తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్ర రంగ నాయక్ నాని జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరం







**తిరుపతి ఇప్పుడు ప్రతినిధి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్) :** హైదరాబాదు సికింద్రాబాద్ లో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుర్ర రంగ నాయక్ నాని యువ సేన టీం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరానికి దీపా గాడ్స్ మరియు సంతోష్ టీం ఆధ్వర్యంలో నవంబర్ 21వ శుక్రవారం తేదీన నాంపల్లి రంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే రోజు రంగ నాయక్ పుట్టిన రోజు కావడంతో ఈ మొక్క రక్త ధానం శిబిరం ఎంతో ఈ నిజయవంతగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రక్తదానం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం అనంతరము అన్నదాన కార్యక్రమం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. రక్తదానం చేయవలసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను : 6304439787 సంప్రదించాలని కోరారు.

# 69వ స్కూల్ గేమ్సులో జిల్లా స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**యర్రగొండపాలెం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** జిల్లా స్థాయికి ఎంపిక అయిన బాల,బాలికలను పాఠశాల హెచ్.యమ్ షేక్ యమ్.డి కాశీం అభినందిస్తూ చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనివ్వాలని విద్యార్థులను అన్నివిదాలుగా అబివృద్ధి పరచే క్రమంలో తాను ముందుంటానని భరోసానిచ్చారని అలాగే ప్రభుత్వం క్రీడాకోటాలో 3 శాతం ఉద్యోగ,ఉపాది అవకాశాలు కల్పిస్తుందని గుర్తు చేశారని పాఠశాల పి.డి టి.త్రినాధ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎంపిక అయిన విద్యార్థులు యు14 బాలికల విభాగంలో 100 మీ పోటీలో 9వ తరగతి చదువుతున్న నాగేశ్వరి,4ఐ100 విభాగంలో 9వ తరగతి చదువుతున్న శ్రావణి, యు17 డిస్కస్ త్రో విభాగంలో 10వ తలగతి చదువుతున్న అజయ్ నాయక్6వ తేదీన ఒంగోలులో జరిగే రాష్ట్రస్తాయి సెలక్షన్స్ నందు పాల్గొంటారని తెలియజేశారు,కార్యక్రమంలో పాఠశాల బోదనా సిబ్బంది బాదరయ్య గారు, సోమశేఖర్ గారు, మథ్యస్ గారు తదితరులు పాల్గొన్నారు.

# జగంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట టౌన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనులను గురువారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరిశీలించారు. ముందుగా శెట్టి బలిజిపేటలో 4 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న సిమెంటు డ్రైన్లు పనులను పరిశీలించి అనంతరం శెట్టిబలిజిపేట ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి చేసేందుకు పరిశించారు. అనంతరం తోట వారి వీధిలోని బ్రహ్మకుమారిస్ జ్ఞాన మందిరం వద్ద వారిని పలకరించి ప్రభుత్వ ద్వారా జ్ఞాన మందిరానికి నిధులు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోనేటి వద్ద జరుగుతున్న పార్కు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, చందక శంకర్, తోట అనిల్, గొర్రెల వీరబాబు, వాన శెట్టి శ్రీను, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**యర్రగొండపాలెం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి,శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అమ్మవారిని దర్శించుకున్న ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పుల్లలచేరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు ,మండల టీడీపీ నాయకులు బోగోలు సుబ్బారెడ్డి(రెంటపల్లి) ,కాకర్ల కోటయ్య ,కులుకులూరి కుమార్ ,యర్రగొండపాలెం మండల టీడీపీ నాయకులు కందుల నారాయణ రెడ్డి ,కరెంటు కాంట్రాక్టర్ మల్లి ఖార్జున

# న్యూసెన్స్ కేసు కింద యువకుడు అరెస్ట్

చట్టపరమైన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్



**పుల్లల చెరువు నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన కోటా యోహాన్ అలియాస్ సుధీర్ %బా/శీ% ఇశ్రాయేలు, 34 సంవత్సరాలు అను వ్యక్తి మద్యం తాగిన మైకంలో 2 వ తేదీన రాత్రి సమయములో పదేపదే డయల్ పోలీస్ ఉన్నతాధికారులకు 100/112 ఎమర్జెన్సీ నెంబర్స్ కు పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వారి సమయాన్ని వృధా చేసినందున త్రాగిన మైకములో గ్రామములో రోడ్డు పైకి ఎక్కి బూతులు తిట్టినందున అతని పై పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ %బా%.సంపత్ కుమార్ న్యూసెన్స్ కేసు నమోదు చేసి కోర్టు నందు హాజరుపరచగా, అతనికి శ్రీయుత మార్కాపురం కోర్టు వారు %=ం%.2000/- రూపాయలు జరిమానా, ఫైన్ కట్టలేని యెడల 2 రోజులు జైలు శిక్ష విధించడమైనది. కావున మండలంలోని ప్రజలకి పుల్లలచెరువు ఎస్ఐ గారు ఎమర్జెన్సీ సర్వీసులైన డయల్ 100/112 పోలీసు ఉన్నతాధికారులకి ఏవైనా అత్యవసర సమయాలలో మాత్రమే ఫోన్ చేయాలని, అట్లు కానీ ఎడల వారి పై న్యూసెన్స్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బడతాయని హెచ్చరించడం అయినది.

# నెరవేరిన మరో హామీ.మాట నిలుపుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజన్న








**వెలుగోడు, శ్రీశైలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వెలుగోడు,జి ఎం ఎం పథకం కింద వెలుగోడు పట్టణంలో 100% ఇళ్లకు త్రాగునీటి కుళాయిల ఏర్పాటుకు శ్రీకారం నేడు రూ.7 కోట్ల నిధులతో భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేసి వెలుగోడులో ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని వెల్లడి. ప్రతి గ్రామంలో 100% సీసీ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం. హర్షం వ్యక్తం చేసిన వెలుగోడు ప్రజలు, మాట నిలుపుకున్న జన నేత శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కినీరాజనం పలికిన గ్రామస్థులు.

# చిన్ననాటి స్నేహితుడికి మిత్రుడు సహాయం

మానవత్వం ఉంది అని నిరూపించిన స్నేహితుడు



**రౌతులపూడి(అఖండభూమి న్యూస్ నవంబర్ 6):** రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామానికి చెందిన గెద్దనాపల్లి వీరయ్య అనే వ్యక్తికి చిన్ననాటి మిత్రుడు కొరుప్రోలు శేషగిరి స్నేహితుడికి జరిగిన అనారోగ్య సమస్య తెలుసుకొని తన మిత్రుడు వీరయ్యకు నిత్యవసర సరుకులు ఇచ్చినాడు, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు కొరుప్రోలు రమేష్ , రిక్షా సత్తిబాబు, సిద్దు పాల్గొన్నారు

అఖండ భూమి
శుక్రవారం 07-11-2025

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రంపచోడవరంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా







**రంపచోడవరం, నవంబర్ 06:(అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం లో రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం రంపచోడవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్య విద్యను బలహీనపరచే ప్రయత్నాలను ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు అందరూ ఒకచోట చేరి ఈ సంతకాల సేకరణలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వ వైద్య సేవల పరిరక్షణకు తమ మద్దతు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహపూర్వక వాతావరణంలో సాగింది.

## ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ పెట్టుకోవాలి

ఎస్సై రవీంద్ర



**కర్లపాలెం నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్) :** ద్విచక్ర మోటర్ వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ పెట్టుకొని పరిమిత వేగంతో వాహనాలు నడపాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు కర్లపాలెం మండల కేంద్రము లోని భారత్ పెట్రోలు ఎదురుగా జాతీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన లైసెన్సులన్నీ బండి వెంట ఉంచుకోవాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని చెప్పారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అవగాహన కల్పించారు

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భారీగా విరాళం

-8 లక్షల 88.8.88 రూపాయలు..

-అడ్ల భూమయ్య రేవతి గార్లకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి..??

-ఆలయ కమిటీ సభ్యులు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయ మందిరం నిర్మాణ విరాళాల కోసం పట్టణానికి చెందిన వడ్ల భూమయ్య రేవతి (ముదిరాజ్) గార్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజం మచ్చేందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం వెళ్లి కలువగా వారు వ్యాపారాల్లో వచ్చే ఒక నెల ఆదాయాన్ని 8 లక్షల.88.8.88 రూపాయలను పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇస్తున్నట్లు వారు తెలిపారు.అవసరమైతే ఆలయ అభివృద్ధికి మరింత తమవంతు సహాయం చేస్తామని వారు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భారీగా విరాళం ఇచ్చిన అడ్ల భూమయ్య రేవతి గార్ల కుటుంబానికి పెద్దమ్మతల్లి దీవెనలు, కరుణ కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. అడ్ల భూమయ్య రేవతి గార్లను కలిసిన వారిలో పెద్ద బజారు సంఘం అధ్యక్షులు బోండ్ల సంతోష్, రాజారాం నగర్ సంఘం అధ్యక్షుడు జంగిడి నడిపి భోజన్న, సభ్యులు ఈర్ల లింగం, బోండ్ల గోపి, మందుల బాలానంద్, ఎం జె రమేష్, మందుల బాలు, గుట్ట మీద భోజన్నా, జంగిడి భోజన్నా, ఫైనాన్స్ మోహన్. జక్కం పోశెట్టి తదితరులు ఉన్నారు.

## ఇటీవల హైదరాబాదులో జరిగిన కానిస్టేబుల్ హత్య ఉదాంతం మరవకముందే చండూరులో కానిస్టేబుల్ పై దాడీ..!!!




**చండూరు నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలంలో డ్యూటీలో ఉన్న పోలీసులపై దాడి జరిగిందని సమాచారం. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న క్రమంలో రాత్రివేళ పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. గస్తీలో భాగంగా మంగళవారం సుమారు అర్ధరాత్రి సమయంలో కస్తాల మార్గంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లగా అక్కడ ముగ్గురు యువకులు మద్యం సేవిస్తూ... కనబడ్డారు అక్కడినుండి వెళ్లిపోవాలని పోలీసులు తెలిపినప్పటికీ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఒక కానిస్టేబుల్ పై దాడి చేసి గాయపరిచినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబంధించి ముగ్గురు యువకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు సమాచారం. కష్టం వస్తే పోలీసులకు చెప్పుకునే పోలీసుల పైనే దాడి జరిగితే పరిస్థితి ఏంటి?....పోలీసులపై దాడి జరిగిన విషయం బయటికి రాకుండా కొందరు తమ పలుకుబడిని ఉపయోగిస్తున్నట్టుగా కూడా ప్రచారం జరుగుతుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కూడా ఆ ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. మామూలుగా గొడవలకు దిగేవారినే పోలీసులు వదలరు. మరి పోలీసులపైనే దాడి చేసిన వారిని ఏం చేస్తారో... వేచి చూడాల్సి ఉంది. వారిని కఠినంగా శిక్షిస్తారా?... లేదా మామూలు సెక్షన్లు పెట్టి వదిలేస్తారా?... అనేది స్థానికంగా చర్చ జరుగుతుంది,ఈ కేసుకు సంబంధించి పోలీసులు అఫీషియల్ గా వివరాలు వెల్లడించాల్సి ఉంది...

## ఆదివాసీల జీవన హక్కులపై ముప్పు "ఎకో-సెన్సిటివ్ జోన్‌లను రద్దు చేయాలి" ఈతపల్లి సిరిమల్లి రెడ్డి డిమాండ్



**రంపచోడవరం, నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నేషనల్ పార్క్ పరిధిలో ప్రతిపాదించిన "ఎకో-సెన్సిటివ్ జోన్" లను వ్యతిరేకిస్తూ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, ఆదివాసీ హక్కులు%-%ఉద్యోగాల సాధన కమిటీ గౌరవాధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తీవ్రంగా స్పందించారు. సోకులగూడెం, ధారగూడెం, సీమగండి గ్రామాల పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ు "ఈ ప్రాంతాలను ఎకో-సెన్సిటివ్ జోన్‌లుగా ప్రకటించడం అంటే ఆదివాసీలకు అడవులపై ఉన్న శాశ్వత హక్కులను లాక్కోవడం వంటిదే. ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలి. లేని పక్షంలో ఆదివాసీల జీవన విధానం పోలవరం ప్రాజెక్టు మాదిరిగానే తారుమారవుతుంది" అని హెచ్చరించారు. ప్రభుత్వం జీవవైవిధ్య పరిరక్షణ పేరుతో గ్రామసభల నుండి బలవంతంగా తీర్మానాలు తెప్పించడానికి ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. "సంతకం చేయకపోతే అభివృద్ధి ఉండదని, పథకాలు రద్దవుతాయని ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులను బెదిరించడం అనాగరికం. ఇది ప్రభుత్వ ప్రణాళికలో భాగమైన కుట్ర" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలను అడవుల నుండి దూరం చేయాలనే ప్రయత్నాలను గిరిజనులు తిప్పికొడతారని, ఈ అంశంపై సమగ్ర ఉద్యమాన్ని ప్రారంభిస్తామని సిరిమల్లి రెడ్డి స్పష్టం చేశారు. "ప్రభుత్వం తీరు గిరిజనులపై అన్యాయం చేస్తున్నదని, నేషనల్ పార్క్ నిర్ణయంపై ప్రజా వ్యతిరేక వాతావరణం నెలకొంది. ప్రజల హక్కులు రక్షించేవరకు పోరాటం కొనసాగుతుంది" అని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు సాదల విద్యాసాగర్ రెడ్డి, గ్రామ పెద్దలు కడబాల వెంకటేశ్వర్లు, కడబాల పండమ్మ, అన్నిక చిన్నయ్య, కడబాల బాబురావు, వలల రామరావు, కడబాల సరస్వతి, సుంట్రూ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలి



భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి





**బెల్లంపల్లి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం సబ్ కలెక్టర్ కు అలాగే మున్సిపల్ కమిషనర్ కు పట్టణంలోని సింగరేణి ఏరియా అస్పత్రి నుండి కూరగాయల మార్కెట్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులకు భారత పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆహ్వానిస్తుంది,కానీ ఈ రోడ్డు విస్తరణలో వ్యాపారులు ఇంకా చిరు వ్యాపారులు జీవనోపాధి అయిన దుకాణాలు షెడ్యూలు కోల్పోతున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు.గతంలో కూడా రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయమైంది అందువల్ల ప్రస్తుతం ఉపాధి కోల్పోతున్న వారందరి సమాచారాన్ని సేకరించి పారదర్శకంగా ఎటువంటి అవినీతికి చోటు లేకుండా వారి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వమే దుకాణాలు షెడ్యూలు నిర్మించి ఇవ్వాలి. ముఖ్యంగా బెల్లంపల్లి పట్టణంలో ప్రజలు షాపింగ్ చేయుటకు వస్తే వారి వాహనములు నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలం లేదు,దానివల్ల వాహనాలను రోడ్డుపైనే నిలుపవలసి వస్తున్నది,పోలీసువారు ఫోటోలు తీసి చలాన్లు విధిస్తున్నారు.దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ జరిమానాలు చెల్లిస్తున్నారు.బజార్ ఏరియాలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయగలరనీ వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ తదితరులు పాల్గొన్నారు...

## సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు పిలుపు....



**మోటకొండూర్ నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను నవంబర్ 8న యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు చెప్పారు. గురువారం నాడు మోటకొండూర్ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలలో ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కులంకుశంగా చర్చిస్తామని తెలిపారు. పాలకవర్గాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మిక వర్గంతో కలిసి చర్చించి, పోరాట కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభ దోహదపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని చెప్పారు. 1970 సంవత్సరంలో సీఐటీయు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు అనునిత్యం దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి, అనేక హక్కులను కార్మిక వర్గానికి సాధించి పెట్టి, దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా సిఐటియు గుర్తింపు పొందిందని తెలిపారు. కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తూ, కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ, రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతాంగానికి సిఐటియు కొండంత అండగా నిలబడిందని గుర్తు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో అనేక సమస్యలపై నేటికీ పోరాటాలు నిర్వహించి, కార్మిక హక్కుల రక్షణ కోసం నిరంతరం పెద్దన్న పాత్ర పోషిస్తుందని వివరించారు. కార్మిక వర్గ హక్కుల కోసం దేశంలోని అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా నిలబడి, కార్మిక వర్గం లక్ష్యసాధన ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని అన్నారు. సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలకు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వడ్డెబోయిన మహేందర్, సిహెచ్ రోమన్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు బందెల పోచయ్య, మొగిలిపాక నరసింహ, గోసంగి పరమేశ్వర్, సిహెచ్ ఉపేందర్, వంగపల్లి స్వామి, మామిడాల మల్లయ్య, ఈర్ల మైసయ్య, దేవరాజ్ రమేష్, అమ్మనబోలు స్వామి, రాంపల్లి కిషన్, బోట్ల మైసయ్య, కొల్లూరి లక్ష్మయ్య, మంగళపల్లి చంద్రకళ, యాదమ్మ, మల్లయ్య, నరసింహ, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.....

## ఏలేరు జలాశయంలో మేలు జాతి 20 లక్షల చేప పిల్లలు విడుదల



మత్స్యశాఖ ఆధ్వర్యంలో విడుదల చేసిన కూటమి నాయకులు,అధికారులు







**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ నవంబర్ 6):** మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఎంతగానో కృషి చేస్తున్నారని ఏలేశ్వరం మండలం కూటమి నాయకులు అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీ శివారున ఉన్న ఏలేరు జలాశయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు,స్థానిక మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్ర రావు ఆధ్వర్యంలో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన ఏలేశ్వరం మండల కూటమి శ్రేణులతో కలిసి 20 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్య విత్తన క్షేత్రంలో పెంచిన మేలు జాతి బొచ్చె,రాగండి చేప పిల్లలను ఏలేరు జలాశయంలో గురువారం సాయంత్రం విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ చేప పిల్లలు ద్వారా ఏలేరు జలాశయం పై ఆధారపడి 1500 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి పొందుతాయన్నారు.ఏలేరు జలాశయం ఉన్నటువంటి 6 మండలాలు,21 గ్రామాలకు చెందిన మరియు పరిసర ప్రాంతంలో ప్రజలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు మరియు ఒమెగా ఫాటీయాసిడ్ అధికంగా కలిగిన సహజ సిద్ధంగా పెరిగిన చేపలు ఆహారంగా లభిస్తాయని అన్నారు.అలాగే ఏలేరు జలాశయంలో చేపల వేట చేయు మత్స్య కారులందరూ బాధ్యతాయుతంగా చేపల వేట చేయాలని,అర అంగుళం కన్నా తక్కువ మెష్ సైజు వలలను ఉపయోగించరాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,బ్యాంకు రాజు,చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,పెంటకోట మోహన్, కోనాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,గంగిరెడ్ల మణికంఠ,వాగు రాజేష్,రుచి రమేష్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు బాలసాడి రంగారావు,ఎస్ఐఎఫ్టి ఆఫీసు నుండి మత్స్య సహాయ సంచాలకులు జాస్మిన్,లావణ్య,ప్రకాష్ రావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఆర్.నూకరాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాను విభజించొద్దు రంపచోడవరం నియోజకవర్గం అల్లూరి జిల్లాలోనే కొనసాగాలి : కుంజ శ్రీను




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 06:(అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలనే యత్నం దురుద్దేశపూరితమైనది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసుల గర్వకారణం ు దాన్ని విభజించకూడదు" అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను స్పష్టం చేశారు. అడ్డతీగల మండలం, డి.భీమవరం గ్రామంలో గురువారం జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుంజ శ్రీను మాట్లాడుతూ "అల్లూరి సీతారామరాజు జిల్లాను ఏర్పాటు చేయడం ఆదివాసుల చారిత్రాత్మక విజయం. అయితే ఇప్పుడు ఆ జిల్లాను ముక్కలు చేసి రంపచోడవరం నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ప్రయత్నించడం ఆదివాసులపై దాడి చేసినట్లే. ఇది పూర్తిగా అప్రజాస్వామ్యమైన చర్య," అని అన్నారు. ఆదివాసుల ప్రత్యేక జీవన విధానం, భౌగోళిక పరిస్థితులు, సాంస్కృతిక ఆచారాలు మైదాన ప్రాంతాల వారితో పోలిస్తే భిన్నంగా ఉంటాయని ఆయన గుర్తుచేశారు. "ఇప్పటికే మైదాన ప్రాంతాల వాసులు ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు రావడం వలన ఆదివాసి సంస్కృతి తీవ్ర ప్రమాదంలో పడింది. ఇప్పుడు జిల్లా విభజన జరిగితే అది పూర్తిగా నాశనమవుతుంది" అని హెచ్చరించారు. అల్లూరి జిల్లాను యధాతధంగా కొనసాగిస్తేనే ఆదివాసి చట్టాల అమలు, హక్కుల సాధన, సంస్కృతి పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. నాన్-ట్రైబల్స్ కుట్రపూరితంగా జిల్లాను విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని, కొంతమంది ఆదివాసులు కూడా వారి ఉచ్చులో పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలా జరిగితే అల్లూరి జిల్లా పేరుకే మిగిలిపోతుంది. రంపచోడవరం నియోజకవర్గం తూర్పుగోదావరి మైదాన ప్రాంతాల్లో కలిసిపోతుంది. పాడేరు కలెక్టరేట్ మాడుగుల ప్రాంతానికి తరలించబడుతుంది. చివరికి రాష్ట్రంలో ఒక్క ఆదివాసి జిల్లా కూడా లేకుండా పోతుంది," అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, "అల్లూరి సీతారామరాజు జిల్లా పరిరక్షణ" కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, కారు అరుణకుమారి, నర్సి రత్నం, ఐ. పాపయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 07-11-2025

# ప్రభుత్వ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన డిఏంఓ.



కోటపాడులో విద్యార్థినిలకు అందుతున్న వైద్యంపై అరా!

ముగ్గురు విద్యార్థినీల ఆరోగ్యం బాగానే ఉంది.

-ఏం.తులసి,జిల్లా మలేరియా అధికారి.





**అనంతగిరి,నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పరిధిలో గల జీనబాడు గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో బుధవారం రాత్రి జ్వరంతో బాధపడుతుండటంతో ఆ విద్యార్థులను సమీపంలో గల దేవరాపల్లి పీహెచ్సి లో వైద్య పరీక్షలు నిర్వహించగా ఇద్దరు విద్యార్థులకు మలేరియా నిర్ధారణ కాగా ఒకరికి మాములు జ్వరంగా దేవరాపల్లి పిహెచ్సి నిర్ధారణ చేసి అదే రోజు రాత్రి 9:30 సమయంలో 108 వాహనంలో కోటపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయడం జరిగింది. దింతో తక్షణమే స్పందించిన అల్లూరి జిల్లా మలేరియా అధికారి,ఏం.తులసి గురువారం హుటాహుటిన అనకాపల్లి జిల్లా, కె.కోటపాడులో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు చేరుకొని విద్యార్థులకు అందుతున్న వైద్య సౌకర్యాలను అరాతీసి పరిశీలించారు, అనంతరం కొర్ర కృష్ణ వేణి(14),తామర్ల ప్రమీల(13),బొడ్డు శ్రావణి దేవి(14)ల రిపోర్టులను సిహెచ్సి వైద్యుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించారు, అయితే రిపోర్ట్ లో ఎవరికి మలేరియా నిర్ధారణ కాలేదని, వైరల్ జ్వరం మాత్రమే నని తెలిపారు, ఆమె అక్కడి నుంచి బయలుదేరి డైరెక్ట్ గా అనంతగిరి మండలం పరిధిలో గల జీనబాడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం జిల్లా మలేరియా అధికారి డా. ఏం.తులసి తనిఖీ చేసారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అరా తీశారు. ముందుగా విద్యార్థుల షీక్ రిజిస్టర్,ను పరిశీలించారు, అనంతరం అన్ని తరగతి గదులను, పాఠశాల ఆవరణం మొత్తం పరిశీలించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్కూల్ సిబ్బంది,పిల్లలకు సూచించారు. పినకోట ఆరోగ్యం కేంద్రం తనిఖీ పినకోట పంచాయతీ కేంద్రంలో గల పిహెచ్సి ని ఆమె మధ్యాహ్నం సందర్శించి,తనిఖీ చేసారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి వైద్య సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో 5 మంది జ్వర లక్షణాలు నమోదైన వెంటనే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. పిహెచ్సిలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు,మలేరియా, డయేరియా,టైఫాయిడ్ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించడం జరిగింది. పిహెచ్సిలో అందుబాటులో ఉన్న అన్ని రికార్డులను పరిశీలించారు. గ్రామ స్థాయిలో వ్యాధులు సంబవించినపుడు ఆశా కార్యకర్త తక్షణమే స్పందించి సిబ్బందికి సమాచారం అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా మలేరియా అధికారి,ఏం. తులసి,జి.శ్రీను(డియుబిడి), ఏ.జె, సత్యనారాయణ(ఏఏం ఓ),పి.హెచ్.సి, వైద్యాధికారి, జి.వెంకటేష్,బాబురావు(ఎస్.యు.ఓ),బి.గంగరాజు(ఏంపిహెచ్ఈఓ), వి.రవి శర్మ (డివైహెచ్ఈఓ),పి.రామకృష్ణ(ఏంపిహెచ్ఎస్),హెల్త్ అసిస్టెంట్ లు,గోవింద్, రామరాజు,ల్యాబ్ టెక్నీషన్, ఎస్.శ్రీదేవి,ఏఎన్ఏంలు, రజని,సత్యవతి,ఆశ వర్కర్, నాగమణి,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని మాని మంచి జీవితాన్ని కొనసాగించండి

తాండూర్ సి.ఐ.దేవయ్య ......




**బెల్లంపల్లి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ సర్కిల్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్).ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ (ఐపీఎస్) గార్ల సూచనల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్,ఆదేశానుసారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని సి.ఐ. దేవయ్య తెలిపారు.. నేరాలకు దూరంగా ఉంటూ.. మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై అధికారుల సూచనల ప్రకారం రౌడీ షీట్ తొలగి%శీ%చడం జరుగుతుంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు హితవు చెప్పారు.గతంలో గొడవలకి పాల్పడిన రౌడీషీటర్లలో మార్పు కోసం కౌన్సిలింగ్ సదస్సు నిర్వహించారు.నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని,హుందాగా జీవించాలని సూచించారు.నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా..వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని.. జీవితంలో మారాలని హితవు చెప్పారు.రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను కూడా నాశనం చేస్తుందన్నారు.డాక్టర్ బిడ్డలు డాక్టర్స్ అవుతున్నారని,పోలీస్ ఆఫీసర్ పిల్లలు పోలీస్ ఆఫీసర్స్ అవుతున్నారని.. ఇదే మాదిరిగా రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా తయారవుతారని పేర్కొన్నారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.రౌడీ షీట్ రికార్డ్‌లో వారు చేసే మంచి పనులు కూడా ఎంటర్ చేస్తామన్నారు.పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు.గతాన్ని మరిచిపోయి..మనసుతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా సి.ఐ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూర్ యస్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్

# మైనారిటీ అభ్యర్థులకు ప్రభుత్వం చే ఉచిత శిక్షణ



**చెరుకుపల్లి నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని భావపురి ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు... మరియు చెరుకుపల్లి అమీనా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఇంటూరి శ్రీనివాసరావు మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు, మైనారిటీ శాఖా మంత్రి శ్రీ ఫరూఖ్ మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్..సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పద్నాలుగు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణా కేంద్రాలు గా ప్రైవేటు కోచింగ్ సెంటర్ లను ఎంపిక చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం చే డిసెంబర్ 10 వ తేదీ నుండి నిర్వహించే టెట్ పరీక్ష లకు ( యస్ జి టీ– సెకండరీ గ్రేడ్ టీచర్ మరియు యస్ ఎ - స్కూల్ అసిస్టెంట్ లకు)ఈరోజు నుండి నెల రోజుల పాటు ఉచిత శిక్షణ అందించడానికి తెలియజేసే గోడ పత్రికను నేడు బాపట్ల శ్రీ భావపురి కోచింగ్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ ఉచిత శిక్షణ పొందడానికి అర్హులైన ముస్లిం, క్రిస్టియన్,నూర్ బాషా,శిక్కు, బౌద్ధ, జైన మరియు పారశీక వంటి మైనారిటీ అభ్యర్థులు తమ టెన్త్,ఇంటర్,డిగ్రీ, డిఈడీ, బిఈడీ, ఆధార్ కార్డు, ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలను బాపట్ల శ్రీ భావపురి విద్యాసంస్థలు నందు గానీ చెరుకుపల్లి అమీనా కోచింగ్ సెంటర్ నందు గానీ అందించి తమ పేరు నమోదు చేసుకుని ఉచితంగా శిక్షణ పొందవచ్చు టెట్ పరీక్ష లో మంచి స్కోరు సాధించాలని ప్రభుత్వం అందించే ఈ సహకారం తో డీయస్సీ లో టీచర్ ఉద్యోగం సాధించటానికి ప్రిలిమినరీ పరీక్ష టెట్ ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ భావపురి ఇనిస్టిట్యూట్ బాపట్ల నందు గానీ చెరుకుపల్లి అమీనా కోచింగ్ సెంటర్ నందు గానీ నేరుగా సంప్రదించవచ్చు ... లేదా 9848791935,, 9866889609,, 8978938305.సెల్ నెంబర్ లను సంప్రదించవచ్చు అని ఆవుల వెంకటేశ్వర్లు, ఇంటూరి శ్రీనివాసరావు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో అమీనా కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీమతి మొల్లా అమీనా, సీనియర్ ఫ్యాకల్టీ తోట వెంకటనారాయణ, వీరాస్వామి విద్యార్థులు పాల్గొన్నారు...

## పితృవియోగంతో బాధపడుతున్న బట్టి శ్రీను ను పరామర్శించిన డాక్టర్ చల్లా.





**ఆలమూరు, నవంబర్ 6(అఖండ భూమి న్యూస్):**జొన్నాడ గ్రామానికి చెందిన కొత్తపేట నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు, జొన్నాడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను) తండ్రి సూర్యనారాయణ రెడ్డి సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు గురువారం బట్టి శ్రీను ను పరామర్శించి, వారి నాన్న మృతికి సంతాపం తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బా శ్రీనివాసు(ఈనాడు శ్రీను), సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు),నార్గన్ని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యే సత్యప్రభ



**నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ చలమల సునీల్ తండ్రి, ప్రసిద్ధ వైద్యులు డా. చలమలశెట్టి సురేంద్రనాథ్ ఇటీవల కన్నుమూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,వరుపుల సత్యప్రభ రాజా లు ఈ రోజు మచిలీపట్నంలో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా. సురేంద్రనాథ్ వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సమాజ సేవగా భావించి ఎన్నో సంవత్సరాలు ప్రజలకు అంకితభావంతో సేవలందించారు. ఆయన చూపిన మానవతా దృక్పథం ప్రజల పట్ల చూపిన మమకారం ఎప్పటికీ మరువలేనివి ఆయన సేవలు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలుస్తాయి అని అన్నారు వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# పేదవాడి వైద్యానికి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు



**ఆలమూరు,నవంబర్ 6(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పరిధిలోని చెముడులంక గ్రామానికి చెందిన రెక్కాడితే గాని డొక్కాడని కుందేటి గోవిందు(39), భార్య గాయత్రి దంపతులకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గోవిందు రజక సామాజిక వర్గానికి చెందినప్పటికీ వృత్తిరీత్యా వడ్రంగి పనిచేస్తూ జీవనం సాగిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఒక ఏడాది క్రితం గోవిందు అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ కలిగిందని వైద్యం చేసి, ఆరోగ్యశ్రీ పథకంలో డబ్బులు పూర్తిగా తీసేసుకున్నారు. కానీ గోవిందుకు మెరుగవలేదు. దీంతో తన దగ్గర ఉన్న ఆర్థిక స్తోమతతో రాజమహేంద్రవరం లోని వివిధ కిడ్నీ కేర్ లలో ప్రైవేటుగా డయాలసిస్ చేయించుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగు కాక పోవడంతో దీనితోడుగా తల్లిదండ్రులు, అన్న శ్రీను, అత్తమామలు చేసిన ఆర్థిక సహాయాన్ని కూడా ఖర్చు చేసేసాడు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి కుదుటపడకపోవడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. చివరకు తన తెలిసిన స్నేహితుల దగ్గర అప్పులు చేసేసాడు. చివరకు వైద్యులు చెప్పిన విధానం ప్రకారం కిడ్నీలు మార్పిడితో పాటుగా మెరుగైన వైద్యానికి హైదరాబాద్ ఆసుపత్రిలో చేరవలసిందిగా సూచించారు.ఆర్థిక పరిస్థితి సరిగా లేని గోవిందు కుటుంబం సరైన వైద్యం అందించలేక మదన పడుతుండటంతో గమనించిన అన్న శ్రీను ఆర్థిక సాయం కోసం దాతలను ఆశ్రయించేందుకు విలేకరుల సాయాన్ని కోరారు. సహృదులైన గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన దాతలు స్పందించి తమ ఆపన్న హస్తాన్ని అందించి, ఆర్థిక సాయాన్ని అందజేసి ఆదుకోవాలని, గోవిందు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం చేయదలచిన దాతలు 7013830420 నెంబర్ కి కాల్ చేసి ఆర్థిక సహాయాన్ని అందించాలని గోవిందు అర్థిస్తున్నాడు. పై నెంబర్ కి ఫోన్ పే కూడా ఉందని గోవిందు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సబ్సిడీ ధరలకే ఎరువులు పంపిణీ చేసిన పాతకోటి రామిరెడ్డి



**పుల్లల చెరువు నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువులోనివ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను సబ్సిడీ ధరకే అందజేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ పాత కోటి రామిరెడ్డి తెలిపారు. గురువారం పుల్లలచెరువులోని సొసైటీలో రైతులకు అవసరమైన ఎరువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పాత కోటి రామిరెడ్డి మాట్లాడుతూ పంట దిగుబడికి యూరియా ఎంతో బలమైనదని అలాగే పంట దిగువుగా రావాలంటే నాణ్యతమైన ఎరువులు వాడాలని ఆయన అన్నారు.ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా నాణ్యతమైన ఎరువులను పుల్లలచెరువు మండలంలోని సొసైటీ వద్ద రైతులకు నాణ్యమైన ఎరువులను సబ్సిడీ ధరలకే పుల్లలచెరువు సొసైటీ అధ్యక్షుడు పాతకోటి రామిరెడ్డి పంపిణీ చేశారు.

## చలమల శెట్టి సునీల్ ను పరామర్శించిన దాడిశెట్టి రాజా, ముద్రగడ గిరి బాబు





**శంఖవరం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ వ్యాపారవేత్త చలమలశెట్టి సునీల్ తండ్రి డాక్టర్ చలమలశెట్టి సురేంద్రనాథ్ మృతి చెందడంతో మచిలీపట్నంలో గురువారం చలమలశెట్టి సునీల్ ను మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. సునీల్ తండ్రి డాక్టర్ చలమల శెట్టి సురేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దాడిశెట్టి రాజా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో వైద్యుడిగా ఆయన సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు పవిత్ర శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## శ్రీశైలం దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు










**శ్రీశైలం నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాకుప్పా కృష్ణవేణి మరియు వారి బృందం, విజయవాడవారిచేసంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, నమశ్శివాయతే, శివాష్టకం, తదితర గీతాలకు నక్షత్ర,కృష్ణవేణి, చైత్రశ్రీ తదితరులు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా ఇందిరా మయూరి డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




**ప్రత్తిపాడు నవంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం చేసే మోసాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే లక్ష్యంగా కార్యకర్తలు గ్రామాల్లో పనిచేయాలని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తెలిపారు. ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో వైసీపీ పార్టీ ముద్రగడ గిరిబాబు పర్యటించి వైసిపి నాయకులను కార్యకర్తలను కలిశారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ పార్టీ ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశి, గుమ్ములూరి వెంకట రమణ, వీరంరెడ్డి కృష్ణ, పోతల ముత్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## చీమలకు భయపడి ఆత్మహత్య చేసుకున్న మహిళ...



**సంగారెడ్డి నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవ్య హోమ్స్ కాలనీలో చీమలకు భయపడి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న చిందం మనిషా (25) మనిషా కు చిన్నప్పటినుండి చీమలు అంటే భయం. మైక్మో కోఫోబినియా వ్యాధి ఉన్నట్లు తెలిపిన సిఐ నరేష్. శ్రీకాంత్ ను (35) 2022లో వివాహం చేసుకున్న మనిషా అన్నికా (3) కూతురు ఉండగా ఆత్మహత్య చేసుకుంది. భర్త విధులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మనీషా బలవన్మరణం పొందింది. ఐ యాం సారీ అన్ని జాగ్రత్త, అన్నవరం, తిరుపతి హుండీలలో 10116 వేయాలని, ఎల్లమ్మకు ఓడి బియ్యం పోయడం మర్చిపోకండి అని రాసిన లేక లభ్యం. ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు....

## కామారెడ్డి కలెక్టరేట్లో నకిలీ ఐఏఎస్ హల్చల్....



**కామారెడ్డి నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** నేను ఐపీఎస్ ను, ఇన్చార్జి కలెక్టర్ హోదాలో వచ్చానంటూ నకిలీ ఉత్తర్వులతో ఓ మహిళ మంగళవారం నాడు కలెక్టరేట్లో హల్చల్ చేసిన విషయం సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతుంది. తనకు ఉద్యోగం వచ్చినట్లు కుటుంబ సభ్యులను అందించేందుకు ఈ విఫల ప్రయత్నమని నిర్ధారించిన పోలీసులు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నవంబర్ 2 నుండి సెలవులో ఉండగా ఇంచార్జి కలెక్టర్గా నిజామాబాద్ కలెక్టర్ కు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం. నవంబర్ 4 ఉన్న కామారెడ్డి కలెక్టర్ కారులో వచ్చి కలెక్టర్ ఛాంబర్ వైపు వెళ్లి తనను ఇంచార్జి కలెక్టర్ గా నియమించాలని ఉత్తర్వులు చూపించిన హైదరాబాద్లోని జీడిమెట్లకు చెందిన అనే మహిళ. ఉత్తర్వులను ప్రభుత్వానికి పంపించామని పైనుండి ఆదేశాలు వచ్చాక తమ నిర్ణయాన్ని చెబుతామని మహిళకు తెలిపిన అదన కలెక్టర్. కాసేపు ఛాంబర్ లో కూర్చొని వెళ్లిపోవడంతో అనుమానంతో పోలీసులకు సమాచారం అందించిన కలెక్టర్ కార్యాలయ సిబ్బంది. సీసీ కెమెరాల ఆధారంగా తూప్రాన్ వద్ద మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా 2020 నుండి గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుందని. ఉద్యోగం వచ్చిందని కుటుంబ సభ్యుల నమ్మించితే ఈ ప్రయత్నం చేసిందని పోలీసుల విచారణలో నిర్ధారణ అయింది. దీంతో మహిళపై చీటింగ్ కేసు నమోదు చేసి వదిలిపెట్టిన పోలీసులు....

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బిఆర్ఎస్ యువజన నాయకులు...




**యాదగిరిగుట్ట నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఇబ్బందిగా పనిచేస్తున్న ఎర్ర చంద్రశేఖర్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి భీమగాని నర్సింహా గౌడ్ గురువారం నాడు చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు, మృతుని కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు, వ్యక్తికి గాయాలు



**మోట కొండూరు నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మొట్ట కొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రధాన రహదారిపై గల కింగ్స్ దాబా ఆవరణలో గురువారం రాత్రి మోత్కూర్ వైపు నుండి రాయగిరి వైపుకు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తికి గాయాలు అయ్యాయి. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం కారులో భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. గాయపడిన వ్యక్తి ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాటిక వెంకన్న (33) గా గుర్తించారు....

## ప్రపంచం మారుతుంది....



**హైదరాబాద్ నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** ప్రపంచం దోపిడి రహిత సమాజం వైపు మారుతుంది అనడానికి ఇటీవల అమెరికాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం. ఎన్నిక చిన్నదే కావచ్చు కానీ ఈ గెలుపు అమెరికా సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గ భావజాలానికి కొత్త ఊతం అందించింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పెట్టుబడులం దుర్గంలో శ్రామిక వర్గ చర్చకు దారి తీసింది. ఇది చిరు విజయం కాదు, ప్రపంచ వామపక్ష శ్రేణులకు ఓ భరోసా. పెట్టుబడిదారులకు ఈ విజయం ఓ హెచ్చరిక. మార్పు వైపుకు సాగుతున్న స్వామిక పోరాటాలకు అది ఓ ధైర్యం. మారుతున్న ప్రపంచానికి మనం సాక్ష్యం అవుదాం అని అంటుంది. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కమ్యూనిస్టు వామపక్ష నేత జోహ్రాన్ మమ్ థాని విజయం ముమ్మాటికి శ్రామిక వర్గ ప్రజల మార్పుకు దోహద పడిందనడంలో ఎటువంటి అనుమానం లేదు. ముమ్మాటికి ప్రపంచం మారుతుందని గొప్ప సంకేతం వెలుగెత్తి చాటుతోంది.....

## నవీన్ యాదవ్ గెలుపు ద్వారా ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలి





ప్రభుత్వ విప్ బీర్ల.....










**ఆలేరు నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి, ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. గురువారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్ నగర్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్, పర్యటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో చేసిన మోసాలు, కాంగ్రెస్ ప్రజాపాల్లో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలుపుతూ ఓట్లు అభ్యర్థించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉండే నవీన్ యాదవ్ గెలిపించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ర్యాగింగ్ పై మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎసిపి

**ఖమ్మం నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** ర్యాగింగ్ పాల్పడి తమ విలువైన జీవితాలను అంధకారం చేసుకోవాలని ఖమ్మం పట్టణ ఏపీ రమణమూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ర్యాగింగ్ చట్టాలపై మమత మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని గుర్తు చేశారు. సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్ పాల్పడం చట్టాన్ని అధిక్రమించినట్లయితే అవుతుందని అన్నారు. ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేస్తారని పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చర్య ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే విధంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు సహ విద్యార్థులకు ఎటువంటి వేధింపులకు, దౌర్జన్యాలకు, అసభ్య కార్యకలాపం పాల్పడవద్దని సూచించారు. ఎవరైనా ర్యాకింగ్కు అయితే తక్షణమే ప్రిన్సిపల్, కళాశాల యాజమాన్యం, పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందని చెప్పారు. విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థు, పోలీసులు కలిసి పనిచేసినప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుగుతామని తెలిపారు. చట్టాన్ని తెలుసుకుని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసం పై విద్యార్థులు దృష్టిని నిలిపి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత స్థాయికి ఎదిగి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కుట్టి విద్యార్థుల పట్ల సోదర భావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించి, అత్యున్నత స్థాయికి హానీ తెచ్చుకొని, తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దు అని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు....





## డబుల్ బెడ్ రూమ్ నివాసాలను లబ్ధిదారులకు కేటాయించాలి




సిపిఐ డిమాండ్....




**భువనగిరి నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన బోనగిరి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం చింతల మల్లేష్ అధ్యక్షుడు జరగాగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాల నిర్వహించి నిరంతరం పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని తెలిపారు. నేటికీ దేశంలో చెక్కుచెదరని పార్టీగా సిపిఐ పార్టీ నిలిచిందని అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదు నుండి బస్సు జత ప్రారంభమై నవంబర్ 20, 21న యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సాగుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు జాతకు ఘన స్వాగతం పలికి, అనంతరం జరిగే బహిరంగ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, సీనియర్ నాయకులు చొప్పరి సత్తయ్య, కోర సామెల్, తదితరులు పాల్గొన్నారు...



## సత్యనారాయణ రావు దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే....

**ఆలేరు నవంబర్ 6. (అఖండభూమి న్యూస్):** మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పితృమూర్తి సత్యనారాయణ రావు దశదినకర్మ గురువారంనాడు హైదరాబాదులోని నర్సింగ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు శ్రీనివాసులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

